నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**బి-12 రైడర్**

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, శక్తిమంతమైన న్యూక్లియర్ స్టెల్త్ బాంబర్ 'బి-12 రైడర్' చిత్రాలను అమెరికా వాయుసేన తొలిసారి మే 28న విడుదల చేసింది. ఈ యుద్ధ విమానానికి క్షిపణులతో పాటు అణ్వస్త్రాలను మోసుకెళ్లే సామర్థ్యం ఉంది. వచ్చే ఏడాది నుంచి అమెరికా చేపట్టనున్న ఆపరేషన్లలో ఈ విమానం విధుల్లో చేరనున్నట్టు వాయుసేన అధికారులు అంచనా వేస్తున్నారు. పరీక్ష దశలో ఉన్న ఈ స్టెల్త్ బాంబర్‌ను గతేడాది ఆవిష్కరించారు.

nipuna
Every Wednesday Free Supplement
07.
17 జూలై 2024
పేజీలు 8

# తెలంగాణ-ఆంధ్ర కవులు, రచయితలు రూపొందించిన సంకలనం?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం



**1. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అధికారికంగా ఎప్పుడు ప్రకటించారు?**
1) 2009, నవంబర్ 9
2) 2009, డిసెంబర్ 9
3) 2009, డిసెంబర్ 11
4) 2009, డిసెంబర్ 29

**2. సీమాంధ్ర ప్రాంతంలో తలెత్తిన ఆందోళనల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి రెండో ప్రకటన ఎప్పుడు ప్రకటించారు?**
1) 2009, డిసెంబర్ 21
2) 2009, డిసెంబర్ 22
3) 2009, డిసెంబర్ 23
4) 2009, డిసెంబర్ 24

**3. కేంద్ర హోం శాఖ శ్రీకృష్ణ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేసింది?**
1) 2010, జనవరి 9
2) 2010, ఫిబ్రవరి 3
3) 2010, ఫిబ్రవరి 11
4) 2010, ఫిబ్రవరి 16

**4. స్టేట్‌మెంట్స్**
ఎ. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ వేదికగా ఆంధ్ర వలస వాదుల సాంస్కృతిక ఆధిపత్యానికి నిరసనగా 2011, మార్చి 10న మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు
బి. తెలంగాణ రచయితల వేదిక 2011, ఏప్రిల్ 13న ట్యాంక్‌బండ్‌పై పోతన విగ్రహం వద్ద 'విరుగుడు' పేరుతో వ్యాస సంకలనాన్ని ఆవిష్కరించింది
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**5. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) కేంద్ర హోం మంత్రి రెండో ప్రకటన నేపథ్యంలో తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ప్రొఫెసర్ కోదండరామ్ అధ్యక్షతన తెలంగాణ రాజకీయ ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడింది
2) తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమయ్యే లక్ష్యంతో 2009, డిసెంబర్ 28న తెలంగాణ యూనివర్సిటీల అధ్యాపకుల సంఘం ఆవిష్కరించింది
3) సకల జనుల సమ్మె 2011, సెప్టెంబర్ 10 నుంచి అక్టోబర్ 21 వరకు 42 రోజులు జరిగింది
4) 2010, సెప్టెంబర్ 30 లోపు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే విధంగా పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టాలనే ఏకైక డిమాండ్‌తో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సాగర హారానికి పిలుపునిచ్చింది

**6. తెలంగాణ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలనే సంకల్పంతో 2010, జనవరి 10న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియం సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకుని తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి?**
1) శంకర్ 2) యాదయ్య
3) కృష్ణయ్య 4) వేణుగోపాల్ రెడ్డి

**7. శ్రీకృష్ణ కమిటీ తన నివేదికను కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ఎప్పుడు సమర్పించింది?**
1) 2010, డిసెంబర్ 30
2) 2010, డిసెంబర్ 29
3) 2010, నవంబర్ 30
4) 2010, అక్టోబర్ 31

**8. కావడి కుండలు అనే సంకలనాన్ని రూపొందించింది ఎవరు?**
1) సీమాంధ్ర సంపన్న వర్గాల మోసాలను వ్యంగ్యంగా పాటల రూపంలో గోరటి వెంకన్న రూపొందించిన సంకలనం
2) సీమాంధ్ర సంపన్న వర్గాలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా 'అన్నదమ్ముల్లా విడిపోదాం ఆత్మీయుల్లా కలిసుందాం' అనే స్ఫూర్తితో తెలంగాణ-ఆంధ్ర కవులు, రచయితలు రూపొందించిన సంకలనం
3) సీమాంధ్ర పెత్తందారీ వర్గాల రాజకీయ ఆధిపత్యంలో తెలంగాణ సంస్కృతి విచ్ఛిన్నమైన తీరును కవితల రూపంలో గద్దర్ రూపొందించిన సంకలనం
4) సీమాంధ్ర అగ్ర కులాలు, పెట్టుబడిదారుల మోసాలను తెలంగాణలోని సామాన్య ప్రజలకు అర్థమయ్యే భాషలో తెలంగాణ కవులు రూపొందించిన సంకలనం

**9. స్టేట్‌మెంట్స్**
ఎ. కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీ కోసం దాదాపు రూ.20 కోట్లు ఖర్చు చేసింది
బి. శ్రీకృష్ణ కమిటీ నివేదికలో 668 పేజీలతో కూడిన తొమ్మిది అధ్యాయాలు ఉన్నాయి
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

**10. శ్రీకృష్ణ కమిటీ నివేదికతో సంబంధం లేని అంశం?**
1) పెద్దమనుషుల ఒప్పందాన్ని సంపూర్ణంగా అమలు చేయకపోవడం వల్ల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ తెరపైకి వచ్చింది
2) రాయలసీమ కంటే తెలంగాణ వెనుకబడింది
3) 1971 తర్వాత రాష్ట్రంలో మిగతా ప్రాంతాల కంటే తెలంగాణలో ఎక్కువ అక్షరాస్యత నమోదయ్యింది
4) శాంతి భద్రతలకు సంబంధించి 8వ అధ్యాయాన్ని సీల్డ్ కవర్‌లో కేంద్ర మంత్రికి సమర్పించింది

**11. శ్రీకృష్ణ కమిటీ సిఫారసు కాని అంశం?**
1) యథాతథ స్థితిని కొనసాగించడం
2) రెండు రాష్ట్రాలకు వేర్వేరు నూతన రాజధానులను ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించడం
3) కర్నూలు రాజధానిగా రాయల తెలంగాణ, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించడం
4) హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ, కొత్త రాజధానిలో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు

**12. ఎవరి సారథ్యంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణలో 10 జిల్లాల్లో జరిగిన తెలంగాణ బస్సు యాత్రలో సామాజికాంధ్ర జాయింట్ యాక్షన్ కమిటీ పాల్గొని తెలంగాణ ఉద్యమానికి సంఘీభావం తెలిపింది**
1) ప్రొ. జయశంకర్
2) ప్రొ. కోదండరాం
3) ప్రొ. హరగోపాల్
4) కొండా లక్ష్మణ్ బాపూజీ

**13. హైదరాబాద్‌తో కూడిన 10 జిల్లాల తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడానికి అంగీకరించినట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (ఆంటోని కమిటీ) ఎప్పుడు ప్రకటించింది?**
1) 2013, జూలై 30
2) 2013, ఆగస్టు 31
3) 2013, సెప్టెంబర్ 30
4) 2013, నవంబర్ 30

**14. స్టేట్‌మెంట్స్**
ఎ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెడతారని కేంద్ర హోం మంత్రి 2009, డిసెంబర్ 9న ప్రకటించారు
బి. అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని కేంద్ర హోం మంత్రి 2009, డిసెంబర్ 23న ప్రకటించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**15. శ్రీకృష్ణ కమిటీ నివేదికలోని 8వ అధ్యాయాన్ని బహిర్గతం చేయాలని 2011, మార్చి 23న తీర్పునిచ్చిన హైకోర్టు న్యాయమూర్తి?**
1) జస్టిస్ సుదర్శన్ రెడ్డి
2) జస్టిస్ ఎల్ నర్సింహా రెడ్డి
3) జస్టిస్ మదన్ మోహన్ రెడ్డి
4) జస్టిస్ సుందరేశన్

**16. హైదరాబాద్‌తో కూడిన 10 జిల్లాల తెలంగాణ ముసాయిదా బిల్లు- 2013ను కేంద్ర క్యాబినెట్ ఎప్పుడు ఆమోదించింది?**
1) 2013, డిసెంబర్ 5
2) 2013, డిసెంబర్ 11
3) 2013, డిసెంబర్ 12
4) 2013, డిసెంబర్ 15

**17. స్టేట్‌మెంట్స్**
ఎ. కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన తెలంగాణ ముసాయిదా బిల్లు-2013ను 2013, డిసెంబర్ 11న రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆమోదించి రాష్ట్ర అసెంబ్లీ ఏకాభిప్రాయం కోసం హైదరాబాద్‌కు పంపారు
బి. 2013, డిసెంబర్ 16న తెలంగాణ ముసాయిదా బిల్లు- 2013పై చర్చ ప్రారంభమైందని నాటి శాసనసభ వ్యవహారాల మంత్రి శైలజానాథ్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

**18. తెలంగాణ ముసాయిదా బిల్లు-2013పై చర్చ జరుగుతున్న సమయంలో స్పీకర్‌గా వ్యవహరించిన వారు?**
1) దుద్దిళ్ల శ్రీధర్ బాబు
2) నాదెండ్ల మనోహర్
3) ఆనం రామనారాయణ రెడ్డి
4) ప్రతిభా భారతి

**19. రాష్ట్ర శాసనసభలో తెలంగాణ ముసాయిదా బిల్లు 2013పై తొలి ప్రసంగం చేసిన మంత్రి?**
1) వట్టి వసంత కుమార్
2) కే జానారెడ్డి
3) బొత్స సత్యనారాయణ
4) ఎం సత్యనారాయణ

**20. స్టేట్‌మెంట్స్**
ఎ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు-2013పై లోక్‌సభలో చర్చ జరుగుతున్న సమయంలో ఎంపీ లగడపాటి రాజగోపాల్ పెప్పర్ స్ప్రేతో దాడి చేశారు
బి. నాటి రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ పీజే కురియన్ మెజారిటీ రాజ్యసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపడంతో 'ది బిల్ ఈజ్ పాస్' అని ప్రకటించారు
**సరైన సమాధానాన్ని గుర్తించండి?**
1) ఎ తప్పు, బి సరైనది
2) ఎ సరైనది, బి తప్పు
3) ఎ, బి సరైనవి
4) ఎ, బి తప్పు

**21. సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ బిల్లు-2014కు 2014, ఫిబ్రవరి 18న లోక్‌సభ 2014, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం తెలపడంతో 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేశారు
2) రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి ఫిబ్రవరి 19న ముఖ్యమంత్రి పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు
3) 2014, ఫిబ్రవరి 18న లోక్‌సభ ప్రత్యక్ష ప్రసారాలను నిలిపివేసి మూజువాణి ఓటుతో స్పీకర్ మీరాకుమారి అధ్యక్షతన ఆమోదం లభించింది
4) 2014, ఫిబ్రవరిలో రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ బిల్లుపై జరిగిన చర్చలో అన్ని పార్టీలు తెలంగాణకు అనుకూలంగా తమ మద్దతును ప్రకటించాయి

**22. రాజ్యాంగంలోని నిబంధన 3 ప్రకారం ఒక బిల్లును రాష్ట్రపతి రాష్ట్ర శాసనసభకు పంపడం తప్పనిసరి అయినప్పటికీ కింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**
1) బిల్లుపై రాష్ట్ర శాసనసభ అభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది
2) రాష్ట్ర శాసనసభ బిల్లును వ్యతిరేకిస్తూ పార్లమెంట్ తదుపరి చర్యలు చేపట్టడానికి అవకాశం ఉండదు
3) బిల్లుపై అభిప్రాయమైనా సరే ఒకవేళ రాష్ట్రపతి ఇచ్చిన గడువులోగా అసెంబ్లీ ఏ అభిప్రాయం వ్యక్తం చేయకపోయినా గడువు తీరిన తర్వాత పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టవచ్చు
4) బిల్లుపై రాష్ట్ర శాసనసభ, శాసనమండలి (శాసనమండలి ఉన్న రాష్ట్రాల్లో) అభిప్రాయాన్ని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని పార్లమెంటులో బిల్లును ప్రవేశ పెట్టవచ్చు

**23. జతపర్చండి (రాష్ట్ర విభజనకు సంబంధించిన కేసులు)**

| కేసులు | సంవత్సరం |
|---|---|
| ఎ. బాబులాల్ పరాటే వర్సెస్ స్టేట్ ఆఫ్ బాంబే అండ్ అనదర్ కేసు | 1. 1987 |
| బి. మంగళ్‌సింగ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు | 2. 2009 |
| సి. ముళ్ల పెరియార్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఫోరం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు | 3. 1959 |
| డి. ప్రదీప్ చౌదరి అండ్ అదర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు | 4. 2006 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-2 4) ఎ-4, బి-3, సి-1, డి-2

**24. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 నేపథ్యంలో రాష్ట్ర విభజనకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించేందుకు 8 మంది ఐఏఎస్ అధికారులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి ఎవరు కన్వీనర్‌గా వ్యవహరించారు?**
1) సత్యప్రకాశ్ టక్కర్ ఐఏఎస్
2) అజయ్ మిశ్రా ఐఏఎస్
3) రేమండ్ పీటర్ ఐఏఎస్
4) సమీర్ శర్మ ఐఏఎస్

**25. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణలో రాష్ట్రపతి పాలన కొనసాగిన కాలం?**
1) 2014, మార్చి 1 నుంచి జూన్ 2 వరకు
2) 2014, ఫిబ్రవరి 20 నుంచి జూన్ 1 వరకు
3) 2014, ఫిబ్రవరి 22 నుంచి జూన్ 2 వరకు
4) 2014, ఫిబ్రవరి 25 నుంచి జూన్ 1 వరకు

**26. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీలకు సంబంధించిన అంశాలు?**
ఎ. అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపు-ప్రత్యూష్ సిన్హా కమిటీ
బి. ప్రభుత్వ రంగ సంస్థల విభజన-షీలాబిడే కమిటీ
సి. ఉద్యోగుల విభజన-ఏకే గోయల్ కమిటీ
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ, బి సరైనవి, సి తప్పు
2) ఎ, సి సరైనవి, బి తప్పు
3) ఎ, బి తప్పు, సి సరైనది
4) ఎ, బి, సి సరైనవి

### సమాధానాలు

**1-2, 2-3, 3-2, 4-3, 5-3, 6-4, 7-1, 8-2, 9-4, 10-2, 11-3, 12-4, 13-1, 14-3, 15-2, 16-1, 17-1, 18-2, 19-1, 20-3, 21-4, 22-3, 23-3, 24-1, 25-1, 26-1.**

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

